# హంసగీతం



గ్రామంలో పేరుమోసి ము
సబు చేసేను. ఊరంతా
అట్టుడికిపోయిన ఖూనీచేసేను
కనిసం ఓ యమ్ యల్ ఏ
నైనా బాగుండిపోను. ఏ చచ్చు
పీనుగో నా బదులు కోర్టులో
ముద్దాయిగా నిలబడుండేవాడు

మరి నిజం దాగలేదు సాక్ష్యం
నా పీకలమొయ్యా బిగుసుకు
పోయింది. తెల్లారితే తీర్పు
చెబుతారు రేపో మాపో నన్నె
లాగా ఉరి తీసేస్తారు.

ఇంతకీ అసలేం జరిగిందంటే

నిజం జయిస్తుందని కోర్టు గోడలు
నీతులు చాటుతున్నాయి కాకి బంగారంలో

చెక్కిన పూర్ణ కుంభం, ధర్మ చక్రం జడ్జీ గారి కుర్చీ వెనక జిగి జిగేల్మంటూ న్యాయం జరుగుతుంది పరవాలేదని భరోసా యిస్తున్నాయి. అంతా నిజం తప్ప అబద్ధం చెప్పనని దేవుని యెదుట ప్రమాణం చేసి మరీ చెబుతున్నాడు సాక్షి.

"సిత్తం....ఆ రోజు సాయింతరం పట్టంలో పన్లు సూసుకుని....నాలుగు రోడ్ల జంక్సనుకాడ ఒటేల్లో కాపీ టిపినీ పుచ్చుకుని....నేనూ మా యబ్బాయీ...."

మీసాలు దువ్వుకుంటున్నాడు పెదరాజు.

"మీ అబ్బాయీ....అంటే?" పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు మధ్యలో నసిగేరు.

"మా యబ్బాయే....సనిపోయిన మునసబు రాజుగారు." సమాధానం చెప్పి మళ్ళి ప్రారంభిస్తున్నాడు పెదరాజు.

"మీ అబ్బాయీ....ఆఁ....మీరూ....అంతేనా?" అర్థాంతరంగా ఏదో అందించబోయి నానుస్తున్నారు ప్రాసిక్యూటరు.

"దటీజ్ టూ మచ్....ఐ అబ్జెక్ట్ టూ దట్ క్వశ్చన్" మా వకీలుగారు లేచేరు.

"సాక్షినే చెప్పనివ్వండి ప్రోసిక్యూటరుగారూ....తమకెందుకా శ్రమ?" కథ అందించడం మంచిది కాదని మెత్తగా మందలించారు జడ్జి.

ఈ తర్జన భర్జనలలో మరిచి పోయింది గుర్తుకొచ్చి—

"ఆఁ....ఆఁ....మా తమ్ముడు పెసిడెంటుగారో?....ఆరూ మాతోనే వస్తన్నారు." సర్దుకున్నాడు సాక్షి పెదరాజు.

"చూసేరా ప్రాసిక్యూటరుగారూ....అలా మాట మాటా అందించకండి మరీ: చెప్పించుకోడం అంత బాగుండదు." అని మర్యాదగా అంటూనే "ఐ డోన్ట్ ఎ లవ్ సచ్ థింగ్స్." అని బిగుసుకుపోయేరు జడ్జి.

"ప్రెసిడెంటుగారూ సాక్షీ అన్నదమ్ములే కదా?....అది కాదనలేదే ముద్దాయి." అతి అమాయకంగా మొహం పెట్టేరు ప్రాసిక్యూటరుగారు.

"గడుస్తనంగా తప్పుకోకండి సార్: బంధుత్వం గురించి కాదు తగువు. ప్రెసిడెంటూ సాక్షీ ఖూనీ జరిగిన రోజు పట్టణం నుండి కలిసి తిరిగొచ్చేరా లేదా అన్నది తేలాలి. ఆ విషయం ముద్దాయి ఒప్పుకోడం లేదు. అది మీకూ తెలుసు."

చిరాగ్గా మొహం ముడుచుకున్నారు జడ్జి.

ఎర్రగా, బొద్దుగా, ముగ్గిన ఏపిలు పండులా నిగనిగ లాడుతున్న సెషన్సు జడ్జీ వుండుండి ఏదో ఆలోచిస్తూ బట్టతల తడుముకుంటున్నారు. ఆయన నెత్తిమీద తలవెంట్రుకతో వేలాడదీసి పూగినలాడే దర్మఖడ్గం లేదు. రివ్వు రివ్వున తిరిగే పంకా వుంది. కళ్ళకి గంతలు లేవు....ఖరీదైన కళ్ళజోడు కాపలా కాస్తోంది.

చేతిలో యెటూ ఒరగని త్రాసు లేదు— పీకలమొయ్యా రక్తం నిండిన గునపం లాంటి కలం కోరాడుతోంది, చెరువు గట్టుమీద రెక్కలు దులుపుకునే నల్లబాతు లాగ అంత ఎత్తున కూర్చుని కోటూ గౌనూ రెపరెప లాడించి సర్దుకుంటూ, తన తెలివి తేటలకి తనే మురిసిపోతూ 'కెక్కెక్కె' అంటూ మాటి మాటికీ నవ్వేసుకుంటున్నారు ఆ న్యాయమూర్తి.

పెళ్ళన ఎండ కాస్తోంది. అంతలోనే మురికి మబ్బులు మూసుకొస్తున్నాయి. ఎండ....వాన-వెలుగు....నీడ—పొగ... మినుకు మినుకు పొద్దు....మదతలు ముసురుకుంటున్న మంచు తెరలు-అంతా మసగ మసగ—నా కళ్లు చికట్లు కమ్ము తున్నాయి. మూడుతలల నాగుల్లాగ, అవి చాచే నాల్కల్లాగ, భగ్గు భగ్గుమని మండి మెలికలు తిరిగే త్రిశూలాల్లాగ నా బుర్రలో మెరుపులు మెరుస్తున్నాయి. నా గుండెల్లో పిడుగులు పడుతున్నాయి. గళ్ళ గళ్ళ వలలా సాక్ష్యం అల్లుకు పోతోంది. నా పీకకి ఉచ్చులు బిగుసుకు పోతున్నాయి. నా మనసు మూలుగుతోంది. నా నోరు పెగలడం లేదు.

"కాపీ టిపినీ పుచ్చుకున్నాం...." మీసాలు సాపు చేసుకుంటూ పెదరాజు మళ్ళీ మొదలు పెట్టేడు.

"అది సరేనండి రాజుగారూ. తమరు కాపీ టిపినీ పుచ్చుకున్నారెండి. తరవాతేం జరిగిందో చెప్పండి?" పుల్ల విరిచినట్టు అదమాయించేరు జడ్జి.

"సిత్తం గిత్తం...." చిన్నబుచ్చు కున్నాడు పెదరాజు. మెడలో మెలతబడ్డ మొగిలి నాగులాంటి జరీ కండువా సవ రించుకుంటూ బోనులో కిరకిర చుట్టు కుని—

"నేనూ, మా తమ్ముడుగారూ, మా సినబాబూ, అదే మునసబు రాజూ అంతా కలిసి నాలుగు రోడ్ల జంక్సను కాడ చేరినాం....సేరీ....సీకటడి పోతందనీ.... సైకిల్లెక్కి మా గ్రేమం కేసీ బయ లెల్లినాం....ఊల్లో బోగట్టాలూ, పంచాయి తీలూ, ఎలక్సన్లూ, అందులో యీ ముద్దాయిగాడు ఆడిన నాటకాలూ....అన్ని కబుర్లూ మా తమ్ముడుగారు సెబుతా వుంటే-ఊకొట్టుకుంటూ తాపీగా తొక్కు కుంటూ ఎల్తన్నాం."

"అసలు విషయానికి రండీ....తాపీగా సైకిలు రెండు గంటలు తొక్కుంటారు. అంతసేపూ చెబుతారా?" వెటకారంగా నవ్వుతూ చేతిరుమాలు తీసి బట్ట తలమీద అతి సున్నితంగా ఒత్తుకున్నారు జడ్జి.

"సిత్తం సిత్తం....మనివి సేస్తా!" అని కంగారు పడి "సినబాబు వయసులో వున్నాడు గందా....ఉడుకు రకతం.... జాం జాం మని మా కన్న ముందు దాటి పోయినాడు....సందెన్నెలి....గుడ్డి గుడ్డిగా ఆన్తంది...." కుడిచేత్తో మీసాలు ఒత్తు కున్నాడు పెదరాజు.

"గుడ్డి వెన్నెలా?....ఆ రోజు తిథే విఁటో...." అన్నారు జడ్డి.

"శుద్ధ పంచమి....ఎనిమిదిన్నరా తొమ్మిది గంటలదాకా వెన్నెలుంటుంది." పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు గుక్క తిప్పుకోకుండా గబగబా చెప్పేసేరు.

"మా సినబాబు మా కన్న ముందు సాలా దూరం ఎలిపోయినాడు. సూపుకి అన్లేదు. ఏటి గట్టు దాటిపోయుంటడను కున్నాం. రెండుమూడు పర్లాంగు ఉంటది గట్టు. ఇంతలో...."

"ఆఁ! ఇంతలో....ఏం జరిగింది?" ప్రాసిక్యూటరుగారు అందుకున్నారు.

"అమ్మో సంపేసినాడు....సంపేసినాడు అని పొలికేక యినబడింది."

"ఎవరిదా కేక?"

"మా సినబాబుదే! మా గుండి బేజారై పోయింది....దారి బాగులేదు. గతకలూ—గతకలూ....తటాల్న సైకిల్లక్కడొగ్గేసి ఏటికేసి పరిగెట్టినాం....గట్టెక్కి బేటరీ లైటేసినాడు మా తమ్ముడుగారు."

"ఏం చూసేరు?"

"మా సినిబాబుని ముద్దాయి ఏటిసక్ లోంచి యీడిసికెలి పోతన్నడు."

"అప్పుడేం చేసేరూ?"

"నీకేం పొయ్యీకాలఁ వొచ్చిందిరా మొటియా ఎదవా....ఆగరా ఆగు....అని బిగ్గరగా కేకలేసుకుంటూ నేనూ, తమ్ముడుగారూ అయ్యేపు తరుఁవు కెల్లినాం.... మమ్మల్ని సూసీ సూడంగానే సినబాబు నొగ్గిసి పొలం గట్లంట పారిపోయినాడు!" అని నావేపు అక్కడంతా వెళ్ళగక్కుతూ చెయ్యి చాపి చూపించి.

"తీరా ఎల్లి సూస్తే....యింకేటుంది; సినబాబు సచ్చి పడున్నడు. మెడ మీదా-గుండెల మీధా కత్తి పోట్లు... రకతం మడుగు....నా కొడుకుని పొట్ట నెట్టుకున్నడు....దురమారగ పెదవ!" అని కళ్ళొత్తుకున్నాడు పెదరాజు.

అదే కధ చెప్పేడు ప్రెసిడెంటు రాజూను. చిలవలూ పలవలూ అల్లి చూడంది కల్పించి చెప్పేస్తుంటే నా మనస్సు కుతకుత లాడిపోయింది.... "అబద్ధం....పచ్చి అబద్ధం!" అని చెప్పాలని నా గుండె తెల్లడిల్లిపోయింది. యమ దూతల్లాగ జవాన్లు బాకులు తొడిగిన తుపాకీలు పట్టుకుని అటూ యిటూ నిలబడ్డారు. ఏం చెబితే ఏం ముంచుకొస్తుందో-అనుమానంలో నా నోరు మూతబడి పోయింది. మాటలు గొంతుకలోనే మణిగి పోయేయి. నల్లమందు మింగిన సింహం లాగ కటకటాల బోనులో మత్తుగా గాండ్రుమన్నాను. కాని ఆ గర్జన నాకే వినబడింది.

మునసబు రాజుని నేనే చంపేను. అలా యిలా కాదు. చెబుతా వినండి.

ఆ రోజు సాయింత్రం ఆయిదు గంటల వేళప్పుడు కాలవలో మోదగట్టి చెరుకు తోటకి నీరు మళ్ళించుకుందామని ఊళ్ళోంచి బయల్దేరేను. తెల్లారితే భోగి పండగ. వీధి అరుగుమీద ప్రెసిడెంటు రాజూ, సర్పంచీ, నామీద సాక్ష్యం చెప్పిన పెదరాజూ, నడిమంతరంగా నాలుగు రాళ్ళు చేరి ఊళ్ళో మోతుబరులై పోయిన వాళ్లూ అంతా చేరి పేకాడుకుంటున్నారు. గేసు లైటులో కిరసనాయిపోసి, గాలికొట్టి వెలిగించడానికి సిద్ధం చేస్తున్నాడు పాలి కాపు. నామానాన నేను ఏటి జాలమ్మ పే నడుచుకుంటూ కాలవగట్టెక్కేను.

"సెమించండి బాబూ....నానలాంటి నానలాటి మడిసినిగాను" పశువులపాక లోంచి గంగి మాటలు వినబడుతున్నాయి.

"నువ్వెలాటి దానివో .... ఎవరెరగ రేటే?....నాయిడితో ఎల్లగాలేంది....నాతో రాడానికేటే?....ఆడిమీదా రంగేటే?"

''మా మునిసీబు మాఁవ నన్ను తెచ్చు కున్నడు."

"యీ రాజు నిన్ను ఎంచుకున్నడే."

"యియ్యేం బుద్ధులండీ....మీకంత సరదాగుంటే....మాఁవే దొరికినాఁవా?.... సెబితే మీక్కాదూ? పెద్దింటోరు....మీకూ మాకూ సాటేటి?''

"సరదాకి పెద్దా సిన్నాయేటే?....నిన్ను సూస్తేనేశానమతోద్ది .... రాయే....మనసు పడి పిల్సినాను రామే''

''నానాడి మడిసిని....ఆడినే నమ్ము కున్నను....నన్ను అన్నేయిం సెయ్య కండి బాబ్బాబు....ఎల్లండి....ఎలిపోండి ....మీదికి రాకండి....మామాఁవమంచోడు కాడు."

''ఆడికాడేటుంటే బూడిదా....ఆడేటెడ తాడే నీకూ?....నాతో ఒచ్చియ్యే....సేరిలో లోగిలి కట్టిస్తనూ....రాణిలాగుందుగాని రాయే.''

''నాకెందికి బాబూ ...ఆలోగిల్లూ బం గలాలూ....పెంటకుప్పల్లో మెసిలినోల్లం ....మమ్మల్నొగ్గిండి బాబూ....మాపాల్లే యోమాఁవేపడతాం.''

''మెల్లిగా సెబితే బిర్రబిగుస్తన్నావే.'

''బాబూ....బాబూ....మీకు దన్న వెడతాను....నన్నొగ్గిండి బాబూ....మీది మీదికి రాకండి....నన్నంటుకోమాకండి. బాబూ బాబూ....అమ్మోయ్....అమ్మసచ్చి నోడా .... రచ్చించండి బాటో .... ఓరి మాఁవో....ఆఁ ఆఁ....ము...మ్మా.... ఊఁ ఊఁ...." గావుకేకలేసి నోరు నొక్కేస్తున్నట్టు మాటరాక మూలిగింది గంగి.

తెల్లబోయి పాకవేపు పరుగెత్తేను కెవ్వుమంది గంగి. నా నరాలు జివ్వు మన్నాయి. పిడికిలి బిగుసుకుంది. గట్టు మీంచి ఒక్క గంతేసి కళ్ళంలోకి దూకేను. చూరుకింద వంగి పాకలో జొరబడ్డాను. గుడ్లు తేలేసి, కొప్పుజారి మట్టిలో వెల్ల

కిలా పడుంది గంగి. మీదపడి ఒకచేత్తో నోరు నొక్కి, మరోచేత్తో రవిక చింపేస్తూ పోతరించిన ఆబోతులాగ కుమ్మేస్తున్నాడు మునసబురాజు. అరవలేక గిజగిజగింజుకుంటూ కాళ్ళతో రాజుని తన్నబోతోంది గంగి. నా రక్తం వుడుకుపొందులెత్తింది ఆర్నెల్లకిందే రాజు సంగతి చెవిలో గూడు కట్టుకుని మరో తెగపోరింది గంగి.

కిందటి వేసంగిలో....ఆ రాత్రి చాటు మాటుగా దాని గూడుచేరి గువ్వల్లా వెచ్చబడుతున్నాం. బయట వెన్నెల విరగ కాస్తోంది. గంగి కళ్ళల్లో వెలుగు ఒళ్ళు మరచి పుచ్చపువ్వులా విరగబూస్తోంది. గంగిది మాలగూడెం. అది నా ప్రాణం. నాకంటికి రంభ. ఒక్క ఓరచూపు చూస్తే చాలు నా మనసులో కోటి స్వర్గాలు చిందులేసేవి. ఒక్కవంక నవ్వు నవ్వితే నా కళ్ళల్లో చుక్కలు తళుక్కుమనేవి. నాతో బాటే పెరిగి నాకోసంవేమినమినలాడింది గంగి....పావురాలూ, పాలపిట్టలూ పొలం గట్లమీద వయ్యారాలొలకబోసేవి. కాని గంగి నడిచొస్తుంటే చూసి సిగ్గుపడి ముడుచుకుపోయేవి. నా గంగి నవ్వితే ఏరు తుళ్ళిపడేది. అలిగితే మబ్బులు కంగిపోయేయి. నా సర్వస్వం గంగి. నా గుండెల్లో కూరుకుపోతూ కువకువలాడి గుసగుసలాడుతోంది. మధ్య మధ్య....

''ఆ రాజుగోడు నామీద కన్నేసినాడు. ఎంతపోరినా యినిపించుకోవేట్రా మావా? ....నాకేటో బయం బయంగుంది....ఏటి సేస్తాడో యేటోకసాయి సచ్చినోడు!.... ఆల్లకేటి?....ఏటి సేసినా సెల్లుద్ది....నన్నెక్కడికేనా తీసికెలిపోరా'' అంటూ బెదిరిపోతోంది.

''ఏడిసేడు....సావాబెదవ .... ఎనిఎగుండిలే ఆడికీ?....నీ మీనమనసెయ్యెయ్య నాడికీ....నా నుండగానే....నీ జోలికి రాడంవే?....బద్దెమీదేసి నరికెయ్యనూ?'' అని గంగిని దగ్గరకు లాక్కొని తల నిమురుతున్నాను.

మా మాట తీరే అంత. మాలో మేవు మాయాసలోపలు కాడుకోకుండా వుండలేం. మనసుండబట్టదు.

. గువ్వపిట్టలా గుర్రుబుర్రుమంటూ నా ఒడిలో ముడుచుకు పోతోంది గంగి.

"గంగీ....'' విన్నగొంతుకలాగుంది. తుళ్ళిపడ్డాం.

"గంగీ....గంగీ....తలుపు తియ్యే'' తలుపు చప్పుడౌతోంది.

మెల్లగా లేచి తడికలాగి చూసేను. నా భుజం మీదవంగి తొంగి చూస్తోంది గంగి. నన్ను చూసి గతుక్కుపడి పరుగులంకించుకున్నాడు మునసబురాజు. గంగివేపు తిరిగి కళ్ళెర్రజేసెను.

''సూసినావా సూసినావా....యిందాకంతా సెతపోరినా నమ్మినావు కావు.... నా సేపాపంపూ ఎరగను....ఏట్రా! అలా సూత్తన్నావూ?....సీ....మొగోల్ల మను

ంలే యింత...నన్నన్నేయిం సెయ్యి
ాలేమాఁవా....నా మాట నమ్ము....నా
ేటీ ఎరగను ...నిన్నే నమ్ముకున్నను'' ని బిక్కచచ్చిపోయి జాలి .జాలిగా క్కి వెక్కి ఏడ్చింది గంగి.

మంచి గంధంలాంటిది. మల్లెమొగ్గ ాంటిది. మీదపడి ఘుమ ఘుమలాడింది. ానజల్లుకి జడుసుకున్న కలవపువ్వుల్లాగ లజల్లా దేయిదాని కళ్ళు.

"ఎర్రిముండా! నువ్వు కల్లాకటం లేని ంగమ్మవే... బంకా బురదా నిన్నెందు ంటుకుంటయ్యే?" అని సందిట్లో బిగించి ుక్కిరి బిక్కిరి చేసేసేను,

పులకించి సొమ్మసిలిపోయింది.కునుకు ట్టేసి ఒళ్లు తెలియకుండా పడుకున్నాం. ాటుమణిగి చీఁమ చిటుక్కుమనడంలేదు. క్కమారు గూడెం అంతా గొల్లుమంది. దిరిన పశువుల మందలా చెల్లాచెదురై ందరూ అన్నివేపులా పరుగులెడు న్నారు. ఉలికిపడి లేచేను. కళ్ళు ుక్కు మండిపోతున్నాయి. పొగచుట్టే ్తోంది. దగ్గు తెరలు వూపిరి సలపనివ్వ ంలేదు. కళ్ళు నులుపుకుని తలెత్తి ాసేను. నడికొప్పు అంటుకుంది. చివు ్కున లేచి గంగిని మోసుకుని బయట డ్డాను. నిద్రమత్తులో గంగి నామెడ ంద వేలాడుతూ తూలిపోతోంది. మంటల లుగులో గంగీ నేనూ అందరికంటా డిపోయాం. పావుఁలతుట్ట కసిగా నోళ్ళు తెరిచినట్టు చిలికలు చీలికలుగా యెగబాకి ఆకాశాన్ని నాకేస్తున్నాయి మంటలు. మునసబురాజు తైనాతీలని తరిమితరిమి తిరిగొచ్చి గూడెం వాళ్ళు కుండలతో నీళ్ళు జల్లి మంటలార్పుతున్నారు. రాచపగకి గూడెం గూడెం అంతా కాలిమసారి పోయింది. తాడూ బొంగరంలేని ముగ్గురు అనాథ ప్రాతల్ని మర్నాడు జతపరిచి కేసు బనాయించి పోలీసులకి అప్పజెప్పేడు మునసబురాజు. గంగిని గూడెం వెలేసింది. ఊరు తరిమికొట్టింది. ఆరోజు నుండి గంగి నా పశువుల పాకలోనే వుండి పోయింది. అప్పుడంత జరిగినా దాని మాటలు పట్టించుకోలేదు. రాజు యింతకి తెగిస్తాడనుకోలేదు.

గుడ్లుతేలేసి స్పృహ తప్పి మట్టిలో పొర్లుతున్న గంగిని చూడగానే నాగుండె తరుక్కుపోయింది. ఆనాటి గూడెం మంటలు నా కళ్ళల్లో మళ్ళీ భగ్గు భగ్గు మన్నాయి. కండలు తిరిగి విరగబూసిన కోసు పువ్వుల్లాగ నిండు మనసులోంచి నాకోసం వుబికిన పాలపొంగులు పట్టుకుని నా కళ్ళముందే ఆబగా పిసికేస్తున్నాడు మునసబురాజు, నామల్లెమొగ్గ నలిగి పచ్చడైపోయి పసరు కక్కుతోంది నా మంచి గంధం మైలబడిపోయింది. నా ఒళ్ళంతా కంపరమెత్తిపోయింది. పొద్దు కూకుతోంది. బుక్కాగుండ జల్లినట్టు దిక్కులన్నీ కందిపోయి బుగులు బుగులు మన్నాయి. ఏరు భగ్గుమంది. ఊరు భగ్గు

మంది. నాగుండె భగ్గుమంది. రప్పుమని కోపం రాజుకుంది. నన్నేదో భూతం ఆవరించింది. నాకళ్లు చింతనిప్పుల్లా కణకణలాడి చిటపట పేలిపోయాయి. సర్రని పెండిలోంచి చురకత్తిలాగేను. ఉరుము లేని పిడుగులాగ మీదపడ్డాను. తెల్లబోయి బెదిరిపోయి తప్పించుకోబోయి....

''ఇదిగో మునసబునాడుడూ. చూడు నా మాటిను....తొందరపడకు....యిదిగో యిను. మనం మనం . నాయుడూ . నాయుడూ. ..''అంటూ ప్రాధేయపడుతూ వంకదణ్ణాలు పెడుతున్నాడు మునసబు రాజు.

నక్కజిత్తులు పన్నబోయి,నా మొహం చూసి గజగజలాడి పోయేడు. డప్పులు వాయిస్తుంటే కుప్పిగెంతులేసే పీర్లపండగ పులివేషంలాగ పశువుల పాకలో గిరికీలు తిరిగి పిల్లి మొగ్గలేసేడు. వెంట తగుల్తూ అడ్డంగా పడున్న గంగికాలు తగిలి కింద పడిపోయేను. ఈలోగా రాజు తప్పించుకుని ఏట్లోకి పారిపోయేడు. కుక్కని తరిమినట్టు తరిమి యిసకలో పడదోసి ఆవురావురుమనే సింహంలాగ గుండెల మీద కూర్చున్నాను.

''లంజకొడకా! నాబతుకు బుగ్గిసేసి నావు సాల్దంట్రా?. నా గంగిమీదకే ఎగబడినావూ?. ఎన్ని గుండెల్రా నీకూ!.... పొగరెక్కున్నావు . కొవ్వెక్కలాగేస్తన్నను సావరా. .నప్పుగాడిద కొడకా'' అని కసితీరా ఒకటి కాదు రెండు కాదు చేతికొచ్చినన్ని పోట్లు పొడిచేను.

చివ్వు చివ్వున రక్తం చిమ్మింది. తన్నని పైకితల్ని నా మొహం అంతా ద్వేషంతో పులిమేసింది.

ఊరుని కాదని, అయిన వాళ్ళని కాదని ఏరికోరి తెచ్చుకున్న నా గంగిని - నేను మనసుపడ్డ గంగిని నా కళ్ళముందే చెరిచినందుకు కసా పిసా పొడిచేసేను. లేనిపోని నేరాలు మోపి నామీద కలక్టరుకి అర్జిలు పెట్టించి, దొంగసాక్ష్యాలు పలికించి నా మునసబుగిరీ వూడగొట్టించినందుకు ఒకపోటు, అధికార్లని కతికించి ఆ మునసబుగిరీ తనే కాజేసినందుకు యింకో పోటు, ఊళ్లో పోస్టుమాస్టరు వుద్యోగానికి దరఖాస్తుపెడితే దానికీ అడ్డు తగిలి అదీ కాజేసినందుకు మరోపోటు. బక్కచిక్కిన వాళ్ళ కడుపు కొడుతున్నందుకు పోటు మీద పోటు. ఒకటా రెండా వాళ్ళ దుర్మార్గాలు? ఎన్నని చెప్పనూ .ఎన్నిసార్లు పొడవను? చెయ్యి ఫీకిందాకా పొడిచేను. నా రక్తదాహం తీరలేదు. నాపగ చల్లారలేదు. ఇసకలో పడున్నాడు రాజు. లేచి కసితీరా కాళ్ళతో ఎడాపెడా తన్ని యీడ్చి పారేశాను. అలిసిపోయి చేతులూ కాళ్లూ కడుక్కుంటూ ఏటిపాయలో మొహం చూసుకున్నాను. నా నోటికి అటూ యిటూ కోరలు తిరిగినట్టున్నాయి. కొనదేరినా చెవులు కొమ్ముల్లాగ నిక్కబొడిచేయి. మందని వేటాడి ఒగరుస్తున్న పులిలా నీళ్ళు తాగుతున్నాను. నాకసితో ఏరు ఎర్రబారి కరిగిన మంటలా పాడుతోంది.నన్ను చూసి నేనే జడుసుకున్నాను.

ఆవేశపు ఏడు పెదరాజు. ప్రెసిడెంటూ వేడి, వేడి గారెలూ. కోడి మాంసం లగాయిస్తూ ఊళ్ళో పేకాడుకుంటున్నారు. అబద్ధాల పుండాకోర్లు కళ్ళతో చూసినట్టు నామీద సాక్ష్యం చెప్పేరు. శవాన్ని యీడ్చినట్టు ఏట్లో ఆనవాళ్లు చూసి, పోలీసు వాళ్ళతో గూడుపుఠాణీచేసి, కథ కల్పించి కోర్టులో పేలేరు. ఒక నిజం చెప్పడానికి ఎన్ని అబద్ధాలాడేరో చూడండి. అవును మరి-నిజానికి ఋజువేవిఁటి? ఋజువులూ సాక్ష్యాలూ కావాలంటే నిజం కూడా అబద్ధాన్నే పట్టుకు పాకులాడాలి.

నేనూ ఒక అమ్మపాలు తాగిపెరిగిన వాణ్నే. పచ్చి రక్తం తాగి పోతరించలేదు నాలో పసిపాపావుంది. గుర్రుపెట్టే అడవి జంతువూ వుంది. పాలబుగ్గలతో, తేనె బుడగలతో, బోసినవ్వులతో ఉక్కూఉంగా అని మనిషిని మురిపించి మైమరపించే పాపకింక పెట్టి రెచ్చిపోతే బొంగ్రుమని దిక్కులు పగిలేలా బొబ్బలెడుతుంది. సింహంలా జూలు దులిపి, ఉక్కుగోళ్లు విప్పి పంజా విసురుతుంది. విషం లాంటి ద్వేషం పెల్లుబకనంతకాలం నాలోనూ మాకవత పాల వెల్లువలా పరవళ్ళు తొక్కింది. అది కలిగిపోయి బాడీ బందా కలగా పులగఁమై బుడ బుడమని హాలాహలం పొంగులెత్తి పొగలు రేగి సెగలు కక్కింది. ఒక మనిషిని అమానుషంగా క్రైమా చేసి, ఆ రక్తంలో మొహం తడుపుకుని, దాహం తీర్చుకోడం పిశాచాల పనే—కాని—తడి గుడ్డతో గొంతుకలు కోసేస్తూ నవ రంధ్రాలూ చూసేసి మనిషి గిలగిల తన్నుకుంటుంటే చూసి సంబరపడే ఆంతాయిల కన్న కరుకు పిశాచాన్నా?

మూడు వందల గడప మాది. మూడు కుటుంబాలు మా రాజువి. తర తరాల నుంచొస్తున్న మా బతుకు దోచుకున్నారు. కోపరేటీవు బేంకిలో తిష్ట వేసేరు. పంచాయితీ వారిది, పరిషత్తు వారిది; ప్రభుత్వమే వారిది. దిక్కూ మొక్కూ లేని గూడెం వాళ్ళతో చేతులు కలిపేను. కొండ వార రాయీ రప్పా ఏరి పారేసి, పలుగురాళ్ళు పగలగొట్టి, కాలవలు తవ్వి, ఏతాం ఎత్తి ఎముకలు సున్నం చేసుకున్నాం. కండలు కరగబోసి ఒళ్లు హూనం చేసుకున్నాం. బంజరులో బంగారం పిండుకుందామనుకున్నాం. తీరా పంట చేతికొస్తుందనుకునే సరికి రాజుగారి పాలికాపులు హరిజనులైపోయేరు. గూడెం వాళ్ళు మాత్రం మాల వాళ్ళుగా మిగిలిపోయేరు. రాజుగారి పాలికాపుల పేర రెవిన్యూ బోర్డు నుండే పట్టాలు లెక్కలు కట్టుకు మరీ వాలేయి. నెత్తిమీద చెంగేసుకుని—అది కూడా చింకి చెంగేసుకుని బయటకొచ్చేసేం .. కష్టం మాది, పంట వారిది. మాగాణి అంతా వారిదే! బంజర్లన్నీ పేరుకి మాత్రం పాలికాపులవి. మాకు అప్పు పుట్టదు. విత్తనాలు దొరకవు. ఎరువులు కరువు. కాలవ పారదు. మాకు కూడు లేదు.




గుడ్డ లేదు; తలదాచుకోను గూడు లేదు. నాలుగు మూలల నుంచీ వేట కుక్కల్లాగ తరుముకొచ్చి నిలవ నీడ లేకుండా చేసేస్తున్నారు. అది చాలక నా వలపునే బండ మీదేసి, చిదక బాది, కసాయి వాళ్ళలా ముక్కలు ముక్కలుగా చేసేరు. గంగి - నా గంగి అవమానం భరించలేక మాయమై పోయింది. ఆ మర్నాడు పూరపతల చెరువులో శవం తేలింది. నాకేం యిల్లా? వాకిలా? పిల్లా-జల్లా? నా ఊపిరి గంగి . . గంగి. అది గంగపాలై పోయింది. ఇంక నేనెవరి కోసం బతకాలి?

నా ప్రాణం గిలగిల తన్నుకుంటోంది. ఉరిశిక్షకి బెదిరి కాదు. నాయస్థారంలో నిజం చెప్పలేక పోయినందుకు. గొంతుక బిగుసుకుపోయి నోరు నొక్కుకు పోయినందుకు. నేనెప్పుడో చనిపోయేను. మృత్యువు కోరల మధ్య తగులుకుని రక్తం కక్కుతూ నా పీక వేలాడుతోంది. జీవితం కొడిగట్టే సమయంలో, చావు బతుకుల సంధిలో పలవరిస్తున్నాను.... చేసిన పాపం చెబితే పోతుందని కాదు. నేను పాపం చెయ్యలేదు. కడుపులో కెళ్లుతున్న బాధ భరించలేక, గుండెల్ని సురసుర నాకుతున్న మాట ఓర్చుకోలేక. .. అంతే! జైలువార్డరుని పట్టి సంపాదించిన పెనసిలు ముక్కతో ముల్లరిగే వరకూ బక్కురుతున్నాను. కటకటాల వెనక, గుడ్డి వెలుగులో చిత్తు చెత్తకాయితంమీద నా గుండె పెకలించి మరీ చెబుతున్నాను.

ఇది నా ఆఖరి వీలునామా, యిది నా చివరి సంజాయిషీ. నా జీవితంలో నేరాలూ, శిక్షలూ, ఆకలీ, దుఃఖం, అవమానం, అసహాయతా-అన్నీ ఈ పందికొక్కులు .. దేశం బొక్కసం బుక్కితినే యీ పంది కొక్కులే? ఈ మేక వన్నెపులులే కల్పించేయి. వాటికి యీ సమాజంవే అండ దండలుగా నిలిచి పహరా కాస్తోంది. నా జీవితంలో సిగ్గు పడవలసిన దౌర్భాగ్యం ఏదేనా వుంటే అది యీ పందికొక్కులకే చెందాలి. అది ఈ సమాజానికే అంకితమై పోవాలి. అన్యాయాన్నీ, అధర్మాన్నీ కనీసం ఎదిరించి ప్రతిఘటించేనన్న తృప్తి అనేది నాకేవేనా వుంటే—అది నాతో బాటు సమాజం వేసిన కాటుకి మాడి మసై పోయిన నోరూ వాయా లేని మూగ జీవాలకే చెందాలి. నాతో దుఃఖం, గడ్డు పేదరికం నవ్వుతూ పంచుకున్న ఆ దిక్కుమాలిన వాళ్ళకే అంకితం కావాలి.

నేనాట్టే చదువుకోలేదు. ఆ నోటా ఆ నోటా విన్నవే! అధికారంతో కొవ్వెక్కి గోవుల్లాంటి అమాయకులకి నిలవ నీడ లేకుండా చేసి మనిషి మచ్చరిస్తే పరశురాముడేం చేసేడు? ఎవడో చేసేడని వాడొక్కడినే హతంవార్చి వూరుకోలేదే! జాతి జాతిమీదే పగబట్టి పుచ్చెలెగర గొట్టేడు. కన్నూ మిన్నూ గానక హిరణ్యకశిపుడు లోకాన్నే మింగెయ్యబోతే ఏంవైందె? నరుడిలో సింహం గాండ్రుమని గర్జించింది. పిచ్చెక్కి ప్రళయ తాండవం చేసింది. డొక్క చించి పేగులు జంజాలు వేసుకుంది. దారుణ హింసా కాండతో, మారణ హోమాలతో ధర్మసంస్థాపన జరగాలని నేననడం లేదు. జాతికి చెందవలసినదంతా తెగమెక్కి బలిసి విచ్చలవిడిగా - పందికొక్కులు నన్ను చుట్టుముట్టేయి. దారులు మూసేసి మూలకి తరిమేయి. దిక్కుమాలిన పిల్లై పోయి కయ్ మని తిరగబడ్డాను. నేను చేసింది న్యాయం, ధర్మం, సమంజసం అని మిమ్మల్ని సమర్థించమనడం లేదు. చేసిందానికి నేను ఉరికంబం ఎక్కుతున్నాను. మర్తు వదల్చుకుని ఒక్కమారు కళ్లు తెరిచి చూడండి. ఏ పరిస్థితులు నాలో యీ పిశాచాన్ని రెచ్చగొట్టి రాకాసిని చేసేయి? అవి ఎవరు కల్పించేరు? నాకెందుకు అమ్మ వారు పూనింది? ఈ రాబందులకి అండదండలెవరు? ఏది గూడు? ఈ కుళ్ళు కడిగి పారెయ్యాలంటే ఏంచెయ్యాలో చెప్పండి? స్థిమితంగా ఆలోచించే చెప్పండి!

నా బతుక్కి ఎసరు పెట్టి, నా వలపు ధ్వంసం చేసి, అనాథల నోట మట్టిగొట్టిన మునసబు రాజుని—పీనుగుల్ని పీక్కు తిని కొవ్వెక్కిన గుంటనక్కని నిర్దాక్షిణ్యంగా పొడిచి పింపేను. దారుణంగానే చంపేను.

మరేం చెయ్యమంటారు.. .?